# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 192 పేజీలు - 08 గురువారం 05 జూన్ 2025


## టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదల

● 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్

తొలి అక్షరం/హైదరాబాద్,జూన్4: ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సిబిటీ) పద్ధతిలో ఈ పరీక్షలను నిర్వహిస్తారు. రోజూ రెండు సెషన్లలో ఉ.9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. జూన్ 9 నుంచి హాల్ టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ తెలిపింది. ఈసారి -టె-ట్‌కు 1,83, 653 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పూర్తి ఎగ్జామ్ షెడ్యూల్ కోసం టెట్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## హామీ ఏం రాలే..

☛డీఏలు, పెండింగ్ బిల్లులు, పీఆర్సీ, సీపీఎస్ రద్దుపై స్పష్టత లేదు☛నేటి మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తాం☛ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత : ఉప ముఖ్యమంత్రి భట్టి☛ప్రభుత్వంపై మాకు నమ్మకముంది☛సమస్యలు పరిష్కరించకుంటే కార్యాచరణ చేపడతాం : ఉద్యోగ జేఏసీ చైర్మెన్ జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ శ్రీనివాసరావు☛మంత్రివర్గ ఉపసంఘం, అధికారుల కమిటీ, ఉద్యోగ జేఏసీ సమావేశం



తొలి అక్షరం/హైదరాబాద్,జూన్4:తెలంగాణ ఉద్యోగ జేఏసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు అధికారుల కమిటీ సభ్యులూ పలుమార్లు సమావేశాలను నిర్వహించారు. సమస్యలు వినడమే తప్ప అవి పరిష్కారం కావడం లేదు. తాజాగా బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి, మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్ భట్టి విక్రమార్క నేతృత్వంలో ఉద్యోగ జేఏసీతో సమావేశాన్ని నిర్వహించారు. సుమారు రెండుగంటలపాటు సమస్యలపై మళ్లీ చర్చించారు. ఉద్యోగ జేఏసీ నాయకులు మరోసారి సమస్యల గురించి వివరించారు. కానీ మంత్రివర్గ ఉపసంఘం సమస్యలకు సంబంధించి ఎలాంటి హామీ ఇవ్వకపోవడం గమనార్హం. రాష్ట్రంలో ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో ఎన్ని డీఏలను ప్రభుత్వం ప్రకటిస్తుందో స్పష్టమైన హామీ ఇవ్వలేదు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సుమారు రూ.11 వేల కోట్లు

వివరాలు 2లో

## విజయోత్సాహంలో ఘోర విషాదం

☛ఆర్‌సిబి విజయోత్సవ సభలో అపశృతి☛చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట☛ఘటనలో పదిమంది మృతి....50మందికి గాయాలు☛భారీగా తరలివచ్చిన అభిమానులతో స్టేడియం వద్ద తోపులాట☛కంట్రోల్ చేయలేక చేతులెత్తేసిన బెంగళూరు పోలీసులు☛బెంగుళూరు చేరుకున్న ఆర్‌సిబి జట్టుకు డిప్యూటి సిఎం స్వాగతం





తొలి అక్షరం/బెంగళూరు,జూన్ 04: బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దగ్గర అపశ్రుతి చోటు చేసుకుంది. ఆర్‌సిబి విజయోత్సాహంలో విషాదం చోటు చేసుకుంది. క్రికెటర్ల విజయోత్సవాతన్ని కళ్లారాచూడాలని తరలివచ్చిన అభిమానుల తోపులాట తొక్కిసలాటకు దారితీసింది. ఈ క్రమంలో పదిమంది మృత్యువాతపడ్డారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత కప్పు సాధించిన ఆనందంలో అభిమానులు భారీగా చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. దీంతో అక్కడ భారీగా తొక్కిసలాట జరిగింది. చిన్నస్వామి స్టేడియం లోపలికి అభిమానులు తోసుకెళ్లేందుకు ప్రయత్నించారు. బారికేడ్లు దూకి స్టేడియం లోకి వెళ్లేందుకు అభిమానులు ప్రయత్ని ంచారు. భారీ సంఖ్యలో వచ్చిన అభిమా నులను పోలీసులు నియంత్రించలేక

వివరాలు 2లో

## బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి



## ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

☛కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు☛గద్వాల జిల్లా ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత



తొలి అక్షరం/జోగులాంబ గద్వాల,జూన్4: ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ప్రజలు ఆందోళనకు దిగడంతో గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించ దంతో మళ్లీ రైతులు ఆందోళన బాటపట్టారు. ఈ క్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ వ్యతిరేక ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫ్యాక్టరీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాయత్రి ఇథనాల్

వివరాలు 2లో



## రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

☛కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు
☛ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

తొలి అక్షరం/హైదరాబాద్,జూన్4: మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ఎంఎల్ సి కవిత ప్రశ్నించారు. ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని

వివరాలు 2లో

## నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

☛మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణం
☛లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన పొంగులేటి



తొలి అక్షరం/ఖమ్మం,జూన్4: ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరులో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో

వివరాలు 2లో



## తొక్కిసలాట దురదృష్టకర ఘటన

- కాంగ్రెస్ చేతకాని తనమే కారణం: కిషన్ రెడ్డి

తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్4: బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ఘటనకు పూర్తిగా కర్ణాటక ప్రభుత్వం, పోలీసుల వైఫల్యమే కారణమని మండిపడ్డారు. ఆర్సిబి విక్టరీ పరేడ్

వివరాలు 2లో

## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై మంత్రి దామోదర ఆరా

- ఫుడ్ పాయిజనింగ్‌పై విచారణకు ఆదేశం



తొలి అక్షరం/హైదరాబాద్,జూన్4: తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చోటు-చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూన్ 2న జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ స్పందించారు. మొత్తం 92 మంది రోగులు అస్వస్థతకు గురవగా, వారిలో 18 మందిని తీవ్రంగా ఉండటంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా సహా ఇతర ఆసుపత్రుల్లో ఏర్పాటు-చేసిన ఆరు వైద్య బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. ఈ ఘటనపై మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ, ఫుడ్ పాయిజన్ కు కారణంగా ఆసుపత్రిలో అందించిన ఆహారమే అని ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు- వెల్లడించారు. అదనంగా అందించిన స్వీట్ కూడా అనారోగ్యానికి కారణమైనట్లు- అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బాధితుల ఆరోగ్యం మెరుగవుతోందనీ, ప్రాణాలకు

వివరాలు 2లో

## 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కల సేకరణ

☛అప్పుడే కులగణన కూడా జరిగే అవకాశం☛కేంద్ర అధికార వర్గాల వెల్లడి



తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్4: దేశవ్యాప్త జనగణన ఎప్పుడు నిర్వహిస్తారోనన్న ఎదురుచూపులకు తెరపడనుంది. జనగణనపై కేంద్రం స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం సన్నద్ధమవుతోంది. 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కింపు జరగ నుందని కేంద్ర అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో పాటు కులగణన కూడా నిర్వహించనున్నట్లు తెలిపాయి. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఉత్తరఖండ్, లద్దాఖ్‌లతో పాటు- కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం 2026 అక్టోబర్ ప్రారంభంలోనే లెక్కింపు మొదలుపెట్టే అవకాశం ఉందని పేర్కొన్నాయి. ఈ జనాభా గణన రెండు దశల్లో నిర్వహించనున్నారు. మహిళలు, పురుషుల లెక్కింపుతో పాటు కులం, ఉపకులా లను లెక్కించి జాబితా

వివరాలు 2లో

## బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

● మృతుల కుటుంబాలకు 2లక్షల చొప్పున పరిహారం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 04:** బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగళూరులో జరిగిన దుర్ఘటన హృదయ విదారకమైన దని, ఈ కష్ట సమయంలో తమ ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. దీంతోపాటు- మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం ప్రకటించారు. బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీ వేడుకల్లో జరిగిన తొక్కిసలాట భయానక దృశ్యాల్ని మిగిల్చి ంది. ఈ ఘటనలో ఇప్పటివరకు 11 మంది మరణించారు. ఈ విషాదకర ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా స్పందించారు. మేము ఊహించలేని విధంగా జనాలు వచ్చారని సీఎం అన్నారు. స్టేడి యం సామర్థ్యం 35,000 మంది కాగా, అనూహ్యంగా రెండు నుంచి మూడు లక్షల మంది హాజరయ్యారని వెల్లడించారు.

## తొక్కిసలాట దురదృష్టకర ఘటన

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై స్పందించిన కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. స్టేడియం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు వస్తారని తెలిసి కూడా తగిన ఏర్పాట్లు- చేయకపోవడం దారుణమన్నారు. అభిమానులను నియంత్రించలేక పోయామని ఆ రాష్ట్ర సిఎం, డిప్యూటీ- సిఎం ప్రకటించడం వారి చేతకాని తనానికి నిదర్శనమని ఆయన విమర్శలు చేశారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతించాలని కోరుకుంటు-న్నానని.. ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కిషన్ రెడ్డి అన్నారు.

## 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కల సేకరణ


(మొదటి పేజీ తరువాయి)

రూపొందించ నున్నారు. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని 'రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా' పర్యవేక్షణలో జనాభా లెక్కలు నిర్వహిస్తారు. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరి సారి 2011లో దీన్ని నిర్వహించారు. 2021 జనాభా లెక్కలకు సంబం ధించి 2020లోనే ఈ పక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఎప్పుడు నిర్వహిస్తారనే దాని పైనా స్పష్టత లేకుండా పోయింది. సరైన సమయంలో నిర్వహిస్తామని 2024లో ఓ సందర్భంలో కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. 16 ఏళ్ల తర్వాత తొలిసారి జనాభా గణన నిర్వహి ంచనున్నారు. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కిపైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు- తెలుస్తోంది.

## ఇంటర్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

● జూన్ రెండో వారానికి పంపిణీ పూర్తి

● ఇంటర్ బోర్డు ప్రకటన




**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్4:** విద్యార్థులకు పుస్తకాల పంపిణీపై ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి పాఠ్య పుస్తకాల ముద్రణ, పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయిందని తెలిపింది. మొదటి సంవత్సర విద్యార్థులకు తెలుగు అకాడమీ ద్వారా పాఠ్య పుస్తకాల ముద్రణ పూర్తయిందని వెల్లడించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పుస్తకాల పంపిణీ ఇప్పటికే ప్రారంభం కాగా, జూన్ మొదటి వారంలో పంపిణీ పూర్తి అవుతుందని స్పష్టం చేసింది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పుస్తకాల ముద్రణ తుది దశలో ఉందని పేర్కొంది. జూన్ మొదటి వారంలోపుగా ముద్రణ పూర్తవుతుందని.. 2024-25 సంవత్సరానికి వినియో గించగా మిగిలిన పుస్తకాలను అవసరమైన చోట్ల పంపిణీ చేస్తున్నామని తెలిపింది. జూన్ మధ్య నాటికి 100 శాతం పుస్తకాల పంపిణీ పూర్తి చేస్తామని.. విద్యా ర్థులకు సకాలంలో పుస్తకాలు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేసింది. కాగా.. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ కాలేజీలు సోమవారం తెరుచుకోనున్నాయి. ఈ ఏడాది నుంచి విద్యా సంవత్సరం సమయాల్లో ఇంటర్ బోర్డు మార్పులు తీసుకొ చ్చింది. ప్రతి సంవత్సరం జూన్ 1 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుండగా ఈ ఏడాది ఏప్రిల్ 1నే ప్రారంభించారు. ఏప్రిల్ 1 నుంచి 23 వరకు తరగతులు నిర్వహించి, ఆపై వేసవి సెలవులు ఇచ్చారు. తిరిగి 2025-26 విద్యా సంవత్సరం పునఃప్రారంభం కానుంది. ఈ సంవత్సరం నుంచే కొత్తగా ఎంబైపీసీ చదివే అవకాశం విద్యార్థులకు కల్పించారు.

# హామీ ఏం రాలే..

(మొదటి పేజీ తరువాయి)

వివిధ రకాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని ఎలా విడుదల చేస్తారో, ఎప్పటిలోగా చెల్లిస్తారో ప్రకటించలేదు. 2023, జులై ఒకటి నుంచి పీఆర్సీ అమలు కావాలి. ఆ నివేదిక ఎప్పుడు వస్తుందో, ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టంగా ప్రకటించలేదు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను అమలు చేస్తామంటూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దానిపైనా ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఆర్థిక సమస్యలతోపాటు ఆర్థికేతర సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం నుంచి హామీ రాలేదు. ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉందనీ, వాటిని గురువారం జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్న హామీని మాత్రమే భట్టి విక్రమార్క ఇవ్వడం గమనార్హం. దీంతో ఉద్యోగ సంఘాల నాయకులు కొంత అసంతృప్తికి గురయ్యారు. కనీసం డీఏల గురించైనా స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో ఈ సమావేశాన్ని నిర్వహించడంలో ఆంతర్యమేంటో అర్థం కాలేదంటూ వారు అసహనం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం, అధికారుల కమిటీ, ఉద్యోగ జేఏసీ సమావేశాన్ని నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, అధికారుల కమిటీ చైర్మెన్, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, సభ్యులు లోకేష్‌కుమార్, కృష్ణభాస్కర్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జీఏడీ ముఖ్యకార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, కోచైర్మెన్లు చావ రవి, జి సదానందంగౌడ్, వంగ రవీందర్‌రెడ్డి, పి మధుసూదన్‌రెడ్డి, డిప్యూటీ సెక్రెటరీ జనరల్స్ పుల్లం దామోదర్‌రెడ్డి, ముజీబ్ హుస్సేనీ, ఎ సత్యనారాయణ, నాయకులు ఎ వెంకట్, కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్, బి శ్యామ్, కటకం రమేశ్, సిహెచ్ అనిల్‌కుమార్, తరాల జగదీశ్, కృష్ణయాదవ్, సి జగదీశ్, ఎండీ అబ్దుల్లా, మణిపాల్‌రెడ్డి, యాదగిరి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

**క్యాబినెట్‌లో నివేదిక సమర్పిస్తాం.. పరిష్కారం కనుగొంటాం : భట్టి** ఉద్యోగుల సమస్యల పరిష్కారం తమ బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగుల సమస్యలపై గురువారం జరిగే మంత్రివర్గ సమావేశంలో నివేదికను సమర్పిస్తామనీ, పరిష్కారం కనుగొంటామని చెప్పారు. సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలనే మంత్రివర్గ ఉపసంఘం, అధికారుల కమిటీని సీఎం రేవంత్‌రెడ్డి నియమించారని గుర్తు చేశారు. సమస్యలపై అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కొన్నేండ్లుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయామని అన్నారు. ఎక్కువ కాలం వాటిని పెండింగ్‌లో ఉంచకుండా, పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని వివరించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములని చెప్పారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నింటితోపాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే ఈ సమావేశాన్ని నిర్వహించామని అన్నారు. పదేండ్ల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయనీ, అయినా ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలనీ, సమస్యలను పరిష్కరించాలన్న ఆలోచన లో భాగంగానే మొదటి తారీఖున జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. వనరులు సమకూర్చుకుని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకుపోతు న్నామని వివరించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నామని అన్నారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెండ్లీలు, ఆస్పత్రుల ఖర్చులకు సంబం ధించిన సమస్యలపై మంత్రివర్గ సహచరులతో అంతర్గతంగా పలుమార్లు చర్చించుకున్నామని వ్యాఖ్యానించారు. అధికారుల కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి ఒక నివేదికను రూపొందించి మంత్రివర్గ సమావేశంలో నివేదిస్తామని వివరించారు.

**వయో పరిమితి పెంపు లేదు : ఉద్యోగ జేఏసీ** రాష్ట్రంలో ఉద్యోగుల వయో పరిమితి పెంపు లేదనీ, ప్రభుత్వంలో ఎక్కడా ఆ చర్చ జరగలేదని ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మీడియాతో చెప్పారు. వయోపరిమితి పెంపును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. 57 డిమాండ్లలో 12 ఆర్థికపరమైనవి, 45 ఆర్థికేతర సమస్యలున్నాయని వివరించారు. ప్రభుత్వంపై తమకు పూర్తి నమ్మకముందనీ, త్వరలో సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. గురువారం జరిగే మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని అన్నారు. ఒకవేళ సమస్యలను పరిష్కరించకుంటే కార్యాచరణ చేపడతామన్నారు. దశలవారీగా ఆందోళనలు చేపడతామని చెప్పారు. ఐదు డీఏలను ప్రకటించాలనీ, పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులు రూ.11 వేల కోట్లు చెల్లించాలనీ, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సస్పెండ్ అయిన ఉద్యోగులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని సూచించారు. ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులకు తేవాలని అన్నారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఏడాది నుంచి సర్పంచ్‌ల్లేరనీ, ప్రత్యేక అధికారుల పాలన సాగుతున్నదనీ, నిధుల్లేక పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## విజయోత్సాహంలో ఘోర విషాదం

(మొదటి పేజీ తరువాయి)

పోయారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పది మంది మృతి చెందారు. మరో ఆరుగురి పరిస్థితి విషమ ంగా ఉన్నట్టు సమా చారం. దాదాపు 50 మంది గాయాల పాల య్యారు.వారిని వివిధ అస్పత్రులకు తరలిం చారు. అభిమానులను నియంత్రిం చేందుకు చిన్నస్వామి స్టేడియం దగ్గర పోలీసులు లాఠీఛార్జ్ ప్రారంభించారు. స్టేడియం ఖాళీ చేయాలని అభిమానులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్ లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటు-న్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

## ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన -టె-ంట్లు-, కం-టైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.కంపెనీ నిర్మాణ పనులు చేయిస్తున్న కూలీలను రైతులు తరిమికొట్టారు. ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. రైతులు ఆందోళన చేపట్టనున్నారన్న సమాచారం ముందస్తుగా పోలీసులు సంఘటనా స్థలం పోలీసులు మోహరించినా.. రైతులు భారీ సంఖ్యలో ఉండడంతో వారిని పోలీసులు నిలువరించలేక పోయారు. కంపెనీకి చెందిన స్థలంలో ఉన్న వాహనాలను సైతం రైతులు ధ్వంసం చేశారు. మూడు నెలల కిందట కంపెనీ ఉండదని చెప్పిన యాజమాన్యం.. మళ్లీ పనులు మొదలుపెట్టేందుకు ఉపక్రమించ డంతో పది గ్రామాల రైతుల ఆందోళన చేపట్టారు. పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను గుట్టు చప్పుడు కాకుండా కంపెనీ మళ్లీ ప్రారంభించింది. దాంతో మరోసారి రైతులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ వ్యతిరేక పోరుబాట పట్టడంతో మళ్లీ పెద్ద ధన్వాడ రణరం గంగా మారింది. కంపెనీ పనుల నేపథ్యంలో గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోరాట కమిటీ- సైతం సూచించింది. ఈ క్రమంలో మంగళవారం కీలక ప్రకటన సైతం విడుదల చేసింది. అర్ధరాత్రి ప్రజలంతా నిద్రలో ఉండగా.. దొంగల్లాగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కం-టె-నర్లు, టిప్పర్లు, హిటా చీలను ప్రైవేటు సైన్యంతో పెద్దధన్వాడలోని నిర్మాణ స్థలంలోకి తీసుకువచ్చినట్లు కమిటీ- పేర్కొంది. గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజెనై క్యాన్సర్ కారకాలు, విషాన్ని చిమ్మే పెట్టే ఫ్యాక్టరీని నిర్మించొద్దంటూ నిరసన నిరహార దీక్షలు కొనసాగించినట్లు- పేర్కొంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి సంపత్ కుమార్ హామీతో దీక్షలు విరమించామని గుర్తు చేసింది. అర్ధరాత్రి దొంగ దెబ్బ తీస్తారని ఊహించలేదని పేర్కొంది. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి, శాంతియుతంగా పోరాడుతున్న సమయంలో ప్రజలపై దాడి చేసేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దురుద్దేశంతో ప్రైవేట్ సైన్యాన్ని మోహరిస్తూ ఫ్యాక్టరీ యాజమాన్యం ఏం కోరుకుంటుందని.. ప్రజల సహనాన్ని పరీక్షించడం దేనికి సంకేతమని ప్రశ్నించింది.

## రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

నిరసిస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత ప్రసంగించారు. కెసిఆర్ కి నోటీసులు ఇచ్చారంటే మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని, తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కెసిఆర్ గారు చేసిన తప్పా? అని దుయ్యబట్టారు.తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలబెట్టడం తప్పా? అని అడిగారు. కాళేశ్వరం కమిషన్ కాదు అని అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ అని కవిత విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ లో ధర్నాను ఆపితే ప్రతి జిల్లాలోని గల్లీ గల్లీ తిరుగుతామని హెచ్చరించారు. కాళేశ్వరం అంటే 21 పంప్ హౌజులు, 15 రిజర్వాయర్లు, 200 కిలో మీటర్ల, 1500 కిలో మీటర్ల పైచిలుకు కాలువలు ఉన్నాయని వివరించారు. కాళేశ్వరం ఎత్తిపోసిన మట్టితో 300 పిరమిడ్లు నిర్మించవచ్చన్నారు. కాళేశ్వరంలో ఉపయోగించిన స్టీలుతో వంద యాపిల్ టవర్లు నిర్మించవచ్చని కవిత తెలియజేశారు. ఎంఎల్‌సి కవిత, జాగృతి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటు-ందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్నిగత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధనిక రాష్ట్రంలో రూ.8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే.. ప్రతి నెల రూ.6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటు-ంబ సభ్యులు కట్టు-కున్న ప్యాలెస్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెడితే రాజకీయంగా ఏం లాభం వస్తోందనే ఆలోచించారని అన్నారు. పేదవారికి ఖర్చు పే-÷-టటె- ప్రతి రూపాయి వారికి అందుతుందా లేదా అని కూడా కేసీఆర్ కనీసం ఆలోచించలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై మంత్రి దామోదర ఆరా

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. వారు రెండు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని చెప్పారు. ఈ ఘటనకు కారణమైన డైయట్‌ను పర్యవేక్షించే కాంట్రాక్టర్ పనితీరు సంతృప్తి కరంగా లేనందున అతని కాంట్రాక్టును రద్దు చేసినట్టు- మంత్రి తెలిపారు. ఇదే సమయంలో ఘటనపై సమగ్ర విచారణ కోసం ఒక ప్రత్యేక కమిటీని నియమిం చామని, కమిటీ నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఇక ఫుడ్ పాయిజన్ కారణంగా మరణించిన వ్యక్తి కరణ్‌కు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నట్లు- మంత్రి పేర్కొన్నారు. కరోనా వ్యాప్తి కోణంలో ఈ ఘటనపై ఆందోళన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో కలుషితాహారం ఘటనలో మంగళవారం ఒక రోగి మృతి చెందడంతో పాటు- 70 మంది అస్వస్థతకు గురయ్యారు. బుధవారం కూడా పలువురు రోగులు డయేరియా లక్షణాలతో బాధపడుతున్నారు. వీరిలో 18 మందిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కలుషితాహార ఘటనపై ఎర్రగడ్డ ఆసుపత్రిలో డీఎంఈ, డీఎంహెచ్‌వో, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారు. తాగునీరు కలుషితమైందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపారు.

## మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి మృతి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్4:** మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి కన్నుమూశారు. గుండెపోటుతో బుధవారం తుదిశ్వాస విడిచినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం శామీర్‌పేటలో రంగారెడ్డి అంత్యక్రియ నిర్వహించనున్నారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డికి ఆయన సన్నిహితులుగా ఉండేవారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక సారి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. రంగారెడ్డి మృతిపట్ల వివిధ పార్టీల నేతలు సంతాపం తెలిపారు.

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బాల బాలికలకు యోగ పోటీలు

● నిర్వహించిన తొర్రూర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యకారి మరియు ఆయుష్ మహబూబాద్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ పి కిరణ్ కుమార్




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ) జూన్ 4:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని నితిన్ ఫౌండేషన్ లో 15 సంవత్సరాల లోపు బాల బాలికలకు యోగా పోటీలు తొర్రూర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యకారి మరియు ఆయుష్ మహబూబాద్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ పి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో యోగా శిక్షకులు స్పందన మురళీకృష్ణ సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పి కిరణ్ కుమార్ మాట్లాడుతూ. చిన్నతనం నుంచే యోగా జీవనశైలి మరియు యోగాభ్యాసంతో పిల్లల మానసిక శారీరక వికాసం చాలా చక్కగా జరుగుతుందని, భావితరాల్లో ఉత్తమ పౌరులుగా వీరు నిలుస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా పాల్గొన్న వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ రావు మాట్లాడుతూ. యోగ ప్రాముఖ్యతను వివరించారు. యోగ అభివృద్ధికి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ పోటీలలో 56 మంది పిల్లలు పాల్గొనగా, తొర్రూర్ రిక్షా కాలనీకి చెందిన ప్యాట్రిక్ మొదటి బహుమతి సాధించాడు. దుబ్బ తండకు చెందిన సాకేత్ ద్వితీయ స్థానాన్ని వందేమాతరం ఫౌండేషన్కు చెందిన రేవంత్, మణికృత్ తృతీయ కన్సోలేషన్ బహుమతులు సాధించారు. 21వ తేదీన జరగబోయే యోగా దినోత్సవ వేడుకల్లో ఈ పిల్లలకు బహుమతి ప్రధానం చేయబడుతుంది తెలియజేశారు.

# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

● తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సోమవారపు వీరస్వామి




**తొలి అక్షరం/నర్సింహులపేట, 04జూన్:** మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల సమావేశం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సోమవరపు వీరస్వామి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని, 25 వేల రూపాయల పెన్షన్, ప్రభుత్వ మంజూరు చేయాలని ఎన్నికలమేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులను గుర్తించి వారికి ఐడి కార్డులు, పంపిణీ చేసి ప్రభుత్వ పథకాలు వర్తింప చేయాలని తెలిపారు. మండల అధ్యక్షుడు బానోతులాలు, ఉపాధ్యక్షుడు సమ్మెట సమ్మయ్య గౌడ్, కార్యదర్శి ఉపేందర్, దూర్ శ్రీ పాల్, సోమయ్య, అంబరీష్, లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీగా సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న బలరాం నాయక్

● ఎంపీగా సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పోరిక బలరాం నాయక్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా జూన్ 4:** మహబూబాబాద్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులుగా ప్రజల ఆశీర్వాదంతో, అఖండ మెజార్టీతో గెలిచి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోరిక బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పూల బొకేలు ,ఇచ్చి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గూగులోత్ వంశీ నాయక్, షేక్ రియాజ్ అన్సారి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ్ రెడ్డి, ఓబీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసిలు హెచ్ వెంకటేశ్వర్లు, బండారు వెంకన్న, ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, సీనియర్ నాయకులు బండారు దయాకర్, గూగులోత్ దసరు నాయక్, మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి, జూలకంటి సీతారాం రెడ్డి, నూనావత్ రమేష్ నాయక్, రాము గౌడ్, బానోత్ వెంకన్న, చిదురాల వసంత్ రావు, వేముల శ్రీనివాస్ రెడ్డి, గుజ్జునూరి బాబురావు, నెల్లికుదురు మండలాధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గూగులోత్ వంశీ నాయక్, షేక్ రియాజ్ అన్సారి, మాలోత్ అరుణ్ నాయక్, భాస్కర్, తుల ప్రణయ్, ఫరూక్, హస్సేన్, భరత్, రషీద్ ఖాన్, సతీష్, అరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# భరత్ సైనికులకు సన్మాన కార్యక్రమం






**తొలి అక్షరం/నరసింహులపేట మే 4:** పహాల్గామ్ ఉగ్ర దాడికి వ్యతిరేకంగా తేది. 07-05-2025 బుధవారం రోజున రాత్రి భారత్ గం. 2-00 లకు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో పహాల్గామ్ కు సమీపంలోని పంచాగామ్ లో 195 ఫీల్డ్ రెజిమెంట్ లో భారత సైనికుడుగా పనిచేస్తున్న నరసింహుల పేటమండల కేంద్రానికి చెందిన ఊదరి యాకయ్య యాదవ్ నాగరాజు విశ్రాంతి కొరకు సెలవు పై వచ్చి నందున బుధవారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆధ్వర్యంలో మాలోతు సురేష్. సన్మానం చేశారు అనంతరం నరసింహుల పేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు సీనియర్ రిపోర్టర్లు భూపతి కాశయ్య. సిహెచ్ శ్రీనివాస్. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సతీష్ సన్మానం నిర్వహించారు అలాగే వివిధ పార్టీ సంఘాల నాయకులుభారత సైనికుడి సన్మాన కార్యక్రమంలో పాల్గొని దేశ భక్తిని చాటు కున్నారు అనంతరం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూస్వేచ్ఛావాయువులు పీలుస్తూ బతుకుతున్నామంటే దానికి కారణం సైనికులు. వారు తమ కుటుంబాలను విడిచి రాత్రింబవళ్లు కళ్లలో వత్తులేసుకొని దేశాన్ని కాపాడుతుంటేనే మనం గుండెలపై చేయివేసుకొని కంటినిండా నిద్రపోగలుగుతున్నాం.. ఇలా దేశ సేవలో మండల కేంద్రానికి చెందిన ఇద్దరుయువకులు పాలుపంచుకుంటున్నారు. ఒకే ఊరిలో ఇద్దరు చొప్పున ఆర్మీలో చేరి గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. వారికి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా సాల్వలు తో సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ పాత్రికేయులు. గౌని ఉపేందర్. సిహెచ్ విక్రమ్. గణేష్. నరేష్. సతీష్ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు రమేష్ బిజెపి పార్టీ నాయకులు సత్యనారాయణ . రెడ్డి. మందుల యాకూబ్. కర్ణాకర్ రెడ్డి. టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీశైలం. మాజీ సర్పంచ్. దాస్ రోజు వెంకటేశ్వర్లు. వివిధ సంఘాల నాయకులు మరియు రైతులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 4:** రామన్నపేట పట్టణ కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు పండించే వరి పత్తి చిరుధాన్యాలకు గాను మద్దతు ధర అలాగే రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పేద ప్రజలకు మూడు నెలల రేషన్ పంపిణీ ప్రక్రియలు ప్రారంభించిన టువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటూ అలాగే రైతులకు భరోసాలిస్తూ వారికి మద్దతు ధర ప్రకటించడం అనేది హర్షనీయం మద్దతు ధర ప్రకటించడం ద్వారా రైతులకు చాలా మేలు చేకూరుతుంది నష్టాల్లో ఉన్న రైతులని ఆదుకోవడమే నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్ బట్టే రమేష్ మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ బెజ్జంకి శివకుమార్ బిజెపి సీనియర్ నాయకులు మద్దెలపూరి ఐలయ్య గోపగోని అశోక్ మండల కార్యదర్శి బతక్క నరేష్ ఐలాపురం అశోక్ బొడ్డుపల్లి సైదులు బద్దుల మల్లేష్ మేడి పురుషోత్తం ఏనుతుల సురేష్ సంగిశెట్టి వెంకటేష్ బెజ్జంకి ఆంజనేయలు మచ్చ మహేష్ నల్లబోతు మధు తదితరులు పాల్గొన్నారు

# పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీనివాస్ గౌడ్‌కి జన్మదిన శుభాకాంక్షలు

● తెలిపిన కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 4:** పవన్ సాయి హాస్పిటల్ అధినేతడాక్టర్ శ్రీనివాస్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు పేదల డాక్టర్ నిత్యం పేద ప్రజల కోసం నిరంతరం వైద్యం చేస్తూ వారి ప్రాణాలు కాపాడుతున్న కనిపించేదేవుడు శ్రీనివాస్ గౌడ్ నిత్యం బీసీల ఐక్యత కోసం బీసీల రాజ్యాధికారం కోసం నిరంతరం శ్రమిస్తున్న బీసీ బిడ్డ శ్రీనివాస్ గౌడ్ వారికి కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల)సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులుఆల్ ఇండియా సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు వారి హాస్పిటల్లో కలిసి వారిని సాల్వతో సత్కరించి తెలిపినారు





# కాజా మియాకుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 4:** తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి ఖాజామీయా సతీమణి పార్థివదేహానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండ బిక్షం రెడ్డి మండల యూత్ మాజీ అధ్యక్షుడు బండి రమేష్ మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న మాజీ దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్ కార్యకర్తలు పెండెం యాదగిరి సన్నటి సమ్మయ్య గండి సతీష్ తదితరులు, ఉద్యమకారులు పాల్గొన్నారు

# విజేతలకు బహుమతులు అందజేసిన గరిక సత్యనారాయణ





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 4:** రామన్నపేట లోతుకుంట క్రీడా మైదానంలో గత 20 రోజుల నుంచి నిర్వహించిన గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో భాగంగా ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్లో ఉత్త టూరు టీం విన్నర్స్ గా ట్రోఫీని గెలుచుకొని 50 వేల ప్రైజ్ మనీని కైవసం చేసుకుంది రన్నర్అప్ గా రామన్నపేటకు చెందిన స్పొట్టర్స్ టీం ద్వితీయ బహుమతి గెలుచుకొని 25 వేల ప్రైజ్ మనీని కైవసం చేసుకుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గరిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గరిక సత్యనారాయణ పాల్గొని ప్రైజ్ మనీని అందజేశారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రికెట్ అభిమానులు వివిధ పార్టీ నాయకులు గరిక పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రెవిన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

**- లాల్ బహదూర్ రామన్నపేట ఎమ్మార్వో**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 4:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రైతుల నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ అనంతరం మాట్లాడుతూ భూభారతి చట్టం యొక్క ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ .శోభ సీనియర్ అసిస్టెంట్ గాలయ్య సిబ్బంది స్రవంతి శ్రీధర్ పంచాయతీ సెక్రెటరీ కారోబార్ ముత్యాల సాయిలు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగటి ఉపేందర్

**- తాజా మాజీ వైస్ ఎంపీపీ రామన్నపేట**

**తొలి అక్షరం/రామన్నపేట, జూన్ 4:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందినగోధుమల సోమరాజు సుధా కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను తాజా మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ ఆశీర్వదించినారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆవుల పర్వతాలు రామన్నపేట తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు





# నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి

**- మాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వనం హర్షిని చంద్రశేఖర్**

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 4:** సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడుతున్న వారికీ నామినేటెడ్ పదవుల్లో అవకాశంకల్పించాలని మాజీరాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వనం హర్షిని చంద్రశేఖర్ బుధవారం ఏ సి సి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గాంధీభవన్లో మర్యాదపూర్వకంగా కలిశారు.విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశానని పార్టీ కష్ట కాలంలో పార్టీ శ్రేణులకు వెన్నుదన్నుగా నిలిచి పార్టీ అభ్యున్నతికి తనవంతు ప్రయత్నం చేశానని వారికి వివరించారు.

# ఆర్టీసీ బస్సుకు తృటిలో తప్పిన పెను ప్రమాదం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం )మండలం తుక్కాపురం స్టేజి వద్ద ఆర్టీసీ బస్సుకు తృటిలో తప్పిన పెను ప్రమాదం. హైదరాబాదు నుండి తొర్రూరుకు వెళ్తున్న సూపర్ లగ్జరీ బస్సు ఎనకవైపుకు రెండు టైర్లు పేలిపోవడంతో చాకచక్యంగా డ్రైవర్ అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది, సుమారు 50 మంది వరకు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. డ్రైవర్ సమయస్ఫూర్తికి అభినందనలు తెలిపిన ప్రయాణికులు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 04:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పక తప్పదని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం గ్రామంలో జరిగిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ భారీ స్థాయిలో స్థానాలను కైవసం చేసుకుని గత వైభవాన్ని తిరిగి చాటి చెబుతుందని జోష్యం చెప్పారు. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మొండి చేయి చూపిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేక కాంగ్రెస్‌కి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజలను కలవలేనిది స్థితిలో ఉన్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు ఇప్పటికే ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటం చేస్తుందని వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలను కైవసం చేసుకునే ందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పదంగా సింగరేణి యువ ఉద్యోగి మృతి..!

**తొలి అక్షరం/గోదావరిఖని: జూన్ 04:** గోదావరిఖని గంగానగర్ కు చెందిన సింగరేణి ఉద్యోగి గాదం సాగర్ (30) అనుమానస్పదంగా మృతి చెందారు. బుధవారం సాగర్‌తండ్రి రాయమల్లు ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సింగరేణి ఉద్యోగి సాగర్ బుధవారం తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో గోదావరిఖని బస్టాండ్ ఎదురుగా ఉన్న రోడ్డుపై క్రిందపడి ఉండగా వెంటనే 108 అంబులెన్స్ ద్వారా గోదా వరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్లు చికిత్స అందిం చారు. చికిత్స పొందుతూ మరణించాడని డాక్టర్లు ధృవీకరిం చారు. అయితే సాగర్ ఒంటిపై గాయం, చెవి నుండి రక్త గాయా లు ఉండడం వల్ల అతని మరణంపై అనుమానంతో తండ్రి గా దం రాయమల్లు వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ భూమేష్ తెలిపారు.

# జూలై 5, 6 తేదీలలో కురవిలో సిపిఐ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**● 5న ప్రజా ప్రదర్శన....బి విజయసారథి సిపిఐ జిల్లా కార్యదర్శి..**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 4:** సిపిఐ మానుకోట జిల్లా 3వ మహాసభలు రెండు రోజుల పాటు కురవి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ందున వాటి జయప్రధానికి సహకరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి పిలుపునిచ్చారు. కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి కరణం రాజన్న అధ్యక్షత జరిగిన సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయ సారథి మాట్లాడుతూ నాల్గవ అతి పెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగింది.అని గొప్పలు చెపుతున్న మోదీ దేశంలో మునుపెన్నులేని విధంగా నిరుద్యోగం, ఆకలి, ఆర్థిక అసమానతలు పెరిగి పోయాయని, తలసరి ఆదాయం పెరగడం తో పాటు పేదరికం విపరీతంగా పెరిగి, కార్పొరేట్ ల దగ్గర లక్షల కోట్ల రూపాయలు పోగుపడ్డాయని విమర్శించారు.మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు ఆహ్వాన గౌరవ అధ్యక్షులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్,అధ్యక్షులుగా బి విజయసారథి,కార్యనిర్వాహక అధ్యక్షులుగా నల్లు సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు గా తమ్మెర విశ్వేస్వర్ రావు, ప్రధాన కార్యదర్శిగా బి అజయ సారథి రెడ్డి, ఉపప్రదన కార్యదర్శిగా కట్టబోయిన శ్రీనివాస్, కోశాధికారిగా కరణం రాజన్న,కురవి లో జరిగే మహాసభలు రాబోయే మూడు సంవత్సరాలకు ప్రజా సమస్యలపై పోరాటాలకు,పార్టీ పటిష్టతకు, స్థానిక సంస్థలలో ఎక్కువ స్థానాలు గెలవడానికి కార్యాచరణ సిద్ధం చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, పెరుగు కుమార్, మామిండ్ల సాంబలక్ష్మి, చింతకుంట్ల వెంకన్న,నవీన్, వరిపల్లి వెంకన్న, పాండు రంగాచారీ, వోమ బిక్షపతి, బుర్ర సమ్మయ్య,కె ప్రబేష్ శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు..

# రావిరాల పెద్ద చెరువుకు ఎట్టకేలకు నిధులు మంజూరు..

**● రాజుల కొత్తపెల్లి చెరువుకు.1 కోటి 45లక్షలు.రావిరాలకు 53లక్షలు.నిధులు మంజూరు. ● ఎమ్మెల్యే మురళి నాయక్ చొరవ, మండల నాయకుల కృషి.. ● హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు.. ● త్వరలో ఎమ్మెల్యే చేతుల మీదుగా మరమ్మతుపనులు ప్రారంభిస్తాం.. ● సీనియర్ నాయకులు రాచ వెంకటరెడ్డి**



**తొలి అక్షరం/నెల్లికుదురు/ జూన్ 5:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రావిరాల గ్రామం పెద్ద చెరువు కట్ట, రాజుల కొత్తపెల్లి చెరువు కు మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచ వెంకటరెడ్డి వెల్లడించారు. బుధవారం ఆయన తొలి అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ గత సంవత్సరం వరద బీభత్సంతో చెరువు కట్ట పూర్తిగా తెగిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. కట్ట మరమ్మతులకై సంబంధిత సంబంధిత శాఖకు ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ద్వారా కట్టమరమ్మతులకై ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంతో ఉన్నప్పటికీ సంబంధిత ఇరిగేషన్ శాఖ మాత్యులు ఉత్తమ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కృషి ఫలితంగా కట్టమర్మతుల గానం జీవో నెంబర్ 115, సంబంధిత శాఖ ద్వారా రూపాయలు 53,లక్షలు మంజూరు చేయడం జరిగింద న్నారు.కాగా తమ గ్రామ సమీపాన ఉన్న రాజుల కొత్తపెల్లి చెరువుకట్ట మరమ్మతులకు జీవో నెంబర్ 116. ద్వారా ఒక కోటి 45 లక్షలు మంజూరి చేయడం జరిగిందన్నారు. ఇరు చెరువుల కట్ట మర్మతులకు నిధులు మంజూరు చేయడంలో కృషి చేసినటువంటి బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ కృషి పట్టుదల ఉన్నదని వెల్లడించారు. గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, త్వరలో పనులు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్టు ఈ సందర్భంగా వెల్లడించారు.

# ఘనంగా రావి నారాయణరెడ్డి 118వ జయంతి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి 118 జయంతిని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు,మండల కార్యదర్శి ఉప్పల ముత్యాలు, మారుపాక వెంకటేశం మాట్లాడుతూ 11 ఆంధ్ర మహాసభలో భువనగిరిలో నిర్వహించగా రావి నారాయణరెడ్డి నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని వారన్నారు. జాగీర్దార్లు పెత్తందార్ల ఆగడాలను ఆపడం కోసం,నిరుపేదలకు ఇండ్లు సాగు భూములు అందించడం కోసం పోరాటాలు నిర్వహించారని వారన్నారు. నేటి ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని పక్కనపెడుతున్నాయని,పార్టీ అనుబంధంగా ఉన్నవారికి మాత్రమే సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని వారు ఆరోపించారు.అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీలలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాత్రమే ఉన్నారని, కాంగ్రెస్ పార్టీకి మిత్రపక్షమైన సిపిఐ పార్టీ సభ్యులకు కూడా అవకాశం కల్పించలేదన్నారు. అయినప్పటికీ అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు .ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నిటిని నెరవేర్చాలని,మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని,బునాది కాల్వ పనులను కాలువ ప్రారంభం నుండి పనులు ఆటంకం లేకుండా పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఐ సీనియర్ నాయకుడు సుల్తాన్ పురుషోత్తం,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జక్క దయాకర్ రెడ్డి,బొబ్బల లాల్ రెడ్డి, గుర్రం రాజమణి,కసర బోయిన సత్తయ్య,మారుపాక అంజయ్య, కలువల నరసయ్య, అంబోజు రాములు, మరిపెల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విధానంతో అధిక దిగుబడులు ..

**● మండల వ్యవసాయ అధికారిణి.యాస్మిన్.**



**తొలి అక్షరం/నెల్లికుదురు/ జూన్ 5:** నాణ్యమైన విత్తనములతో సాగు చేసినట్లయితే రైతులు అధిక దిగుబడులు పొందవచ్చు అని మండల వ్యవసాయ అధికారిణి యాస్మిన్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం"అనే కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారి యాస్మిన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాణ్యమైన వరి విత్తనాలను గ్రామ పరిధిలోని గ్రామానికి ఇద్దరు రైతుల చొప్పున, పెసర విత్తనాలను గ్రామానికి ఒక రైతు చొప్పున ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం లాభసాటిగా వ్యవసాయానికి సోపానంగా నాణ్యమైన విత్తనం వాడి కనీసం 10 నుండి 15% అధిక దిగుబడులు పెంచవచ్చు అన్నారు రైతులు ఒకసారి వ్యవసాయ పరిశోధన స్థానం కేంద్రాల నుండి నాణ్యమైన విత్తనాన్ని సాగు చేసినప్పుడు మెలుకువలు పాటించినట్ల యితే రైతులు అధిక ఉత్పత్తి కనీసం రెండు నుండి మూడు సంవత్సరాలు వాడవ చ్చునన్నారు. ఎంపిక చేసిన విత్తనాలను పంపిణీ చేసిన రైతులకు విత్తనోత్పత్తి వ్యవసాయ శాస్త్రవేత్తలు ద్వారా సలహాలు సూచనలు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమ ంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్,రవి, ప్రతిభ ,చందన వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మునిపంపుల గ్రామాభివృద్ధిలో కామ్రేడ్ యాదమ్మ పాత్ర మరువలేనిది

**● సిపిఎం మండల కార్యదర్శి బోడుపల్లి వెంకటేశం**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 4:** మునిపంపుల గ్రామ అభివృద్ధిలో మాజీ ఎంపీటీసీ గోకారం యాదమ్మ కృషి మరువరానిదని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. గ్రామ సిపిఎం నాయకురాలు, మాజీ ఎంపీటీసీ గోకారం యాదమ్మ 9వ వర్ధంతి సందర్భంగా స్మారక స్తూపం వద్ద పార్టీ గ్రామ నాయకులతో కలసి జోహార్లు అర్పించిన అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం చేసే పోరాటాల్లో చురుకుగా పాల్గొని మహిళలను చైతన్యం చేయడంలో యాదమ్మ పాత్ర కీలకం, లక్ష్మాపురం నుండి మునిపంపులకు ఏటీ కాల్వ కోసం పోరాడి ఫలితం సాధించడం జరిగిందన్నారు. ఎంపీటీసీగా గ్రామాభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని యాదమ్మ మరణం సిపిఎం ప్రజా పోరాటలకు తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలోకుమారులు గోకారం రవి, ప్రభాకర్,సిపిఎం గ్రామ శాఖ నాయకులు తాళ్లపల్లి జితేందర్, జోగుల శ్రీనివాస్, తొలుపునూరి చంద్రశేఖర్, గునుగుంట్ల సత్తయ్య, ఎండీ మైనొద్దీన్, భూడిద బిక్షం, జంపాల ఉమాపతి, గంటెపాక శివ కుమార్, బత్తిని సందీప్,కునూరు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లో 25% సీట్లు అమలు చెయ్యాలి

**● యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేకల బాలు యాదవ్,ములాయం సింగ్ యాదవ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 04:** విద్యా హక్కు చట్టం 2009లోని సెక్షన్ 121C ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేధ విద్యార్థులకు 25శాతం సీట్లను కేటాంచాలి. కేంద్రం రూపొందించిన విద్యా హక్కు చట్టం 2009 అమల్లోకి వచ్చినప్పటికీ రాష్ట్రంలో ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేకపోతుందో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలి, ఈ చట్టము అమలు చెయ్యక పోవడం వల్ల ఏంతో మంది అర్హులైన పేద కుటుంబంలోనీ పిల్లలు విద్యకు నోచుకోవడం లేదు, అట్లనే ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను కూడా ప్రభుత్వాలు దృష్టికి తీసుకోనీ అరికట్టాలి. పాఠశాలల సమ్మర్ సెలవులు ముగుస్తున్న సంధర్భంగా, ప్రభుత్వం ఆలోచన చేసి రాష్ట్రంలో ఉన్నా విద్యార్థులకు తగిన న్యాయం చేస్తు,ప్రభుత్వ బడులను ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులను జాయిన్ చేయవలసిందిగా కోరుతూ ఒక స్వచ్ఛమైన విద్యను విద్యార్థులకు అందించాలి.

# ప్రభుత్వ బడులలోనే విద్యార్థుల నమోదు కొరకు ప్రచార జాత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 04:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లల నమోదు కొరకు ప్రచార జాత ఆత్మకూరు(ఎం) మండలానికి వచ్చింది, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు మాట్లాడుతూ, ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అందుతుందనీ , మన ఊరు- మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పనకు కృషి జరుగుతుందన్నారు. ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని, విద్యా హక్కు చట్టం కారణంగా మధ్యాహ్నం భోజనం,ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదివేలకు పైగా నూతన ఉపాధ్యాయులు నియమించడంతో ఉపాధ్యాయుల కొరత తీరిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు ఆట స్థలాలు ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ లేబరేటరీలతో పాటు అహ్లాదకరమైన వాతావరణంలో ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో నిపుణులైన ఉపాధ్యాయులతో పిల్లల మానసిక ఆరోగ్యానికి వ్యక్తిత్వ వికాసానికి అనూవుగా ప్రభుత్వ పాఠశాల రూపుదిద్దుకుంటున్నాయని, అందుకే ప్రతి ఒక్క తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలని చదివించాలని, నాణ్యమైన విద్యను పొందటంతో పాటు ఫీజుల భారం నుంచి ఉపశమనం పొందవచ్చని, ప్రభుత్వ బడుల్లో నర్సరీ తరగతులను సాధిం చుకుందామని, ప్రభుత్వ బడుల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వాన్ని కోరదామని, నాణ్యమైన మధ్యాహ్నం భోజనంతో పాటు పిల్లలకు ఉదయం అల్పాహారం సాయంత్రం స్నాక్స్ ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పిద్దామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏ వెంకటాచారి, ఆడిట్ కమిటీ కన్వీనర్ జె కరుణాకర్, సభ్యులు జి సిద్ధులు , జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ దొడ్డి రవి, ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులు ఎల్లయ్య , ఉపాధ్యక్షులు సోమయ్య , వెంకన్న పాల్గొన్నారు.

# రెవెన్యూ గ్రామసభలను భూ సమస్యలు ఉన్న రైతులు,ప్రజలు వినియోగించుకోవాలి

### రెవెన్యూ అదనపు జిల్లా కలెక్టర్ లేనిల్ వత్సల్ టోపో

**తొలి అక్షరం/నరసింహులపేట జూన్ 4:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం - 2025, రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయనైనదనీ, జిల్లా అదనపు కలెక్టర్ లేనిల్ వత్సల్ టోపో అన్నారు రెవెన్యూ సిబ్బందిని నియమించిఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు,ఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచామని, సమాచారం అందించడం జరిగిందన్నారు,బుధవారం మహబూబాబాద్



జిల్లాలోని నర్సింహులపేట మండలంలోని పెద్దనాగారం రెవిన్యూ క్రింద ఆరు గ్రామపంచాయతీలు జిపిలు రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామసభలను పక్కాగా నిర్వహించాలని దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు, సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డిస్కులను ఏర్పాటు చేయాలన్నారు, వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు, మండల వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు, ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామపంచాయతీ, రైతు వేదికలు, తదితర ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సదస్సులు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రమేష్ బాబు. ఆర్ ఐ అఖిల్. తోపాటు రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# ముగిసిన షాద్ నగర్ లెవెల్ 2 చదరంగం క్రీడల పోటీలు

**● జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై... అవార్డుల అందజేతతో ముగిసిన చదరంగా క్రీడల పోటీలు ● ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● చదరంగ పోటీలలో భారీ సంఖ్యలో పాల్గొన్న బాల బాలికలు ● గెలిచిన బాల బాలికలకు మెమెంటోలు అవార్డు ప్రదానం ● పోటీలో పాల్గొన్న బాలబాలికలకు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన నిర్వాహకుడు వానరాశి జగన్ ● పోటీలలో పాల్గొన్న బాలబాలికలకు మధ్యాహ్న భోజనం అందించిన ఎలికట్ల గ్రామ కంటెస్టెడ్ ఎంపీటీసీ జి అభినవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన వానరాశి జగన్**










**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 04:** చదరంగం క్రీడ ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ప్రత్యర్థిని చిత్తు చేసే, అత్యద్భుతమైన మేధా సంపత్తిని కలిగిన ఆట అని, బాల బాలికలందరూ పెద్ద ఎత్తున హాజరు కావడం సంతోషంగా ఉందని, విద్యా వైద్యం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, విద్యార్థిని విద్యార్థులను బాల బాలికలను యువతీ యువకులను విద్య మరియు క్రీడల వైపు తమ మనసును మళ్లించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రతిసారి కోరుకునే ఏకైక వ్యక్తి మన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొద్దిసేపు చదరంగం క్రీడను ఆడి బాల బాలికలను ఉత్సాహపరిచారు. షాద్ నగర్ లెవెల్ 2 చదరంగం క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శంకర్ ను చదరంగం క్రీడా పోటీల నిర్వాహకుడు వానరాశి జగన్ సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గెలిచిన బాల బాలికలకు అవార్డుల ను ప్రధానం చేశారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన చదరంగం క్రీడల పోటీలు ఏసీపీ హాజరయ్యి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేయాల్సి ఉండగా, కొన్ని అనివార్య కారణాల వలన ఆయన రాలేకపోయినందుకు 24 వ వార్డు కాంగ్రెస్ యువ నాయకుడు ఇంజమూరి గోపాల్, వైయస్సార్సీపి యువ నాయకుడు శీలం శ్రీనులు సంయుక్తంగా, క్రీడల పోటీలకు విచ్చేసిన బాల బాలికల తల్లిదండ్రులతో సహా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని గావించి చదరంగం క్రీడల పోటీల ను ప్రారంభించారు. 7, 9, 11, 13,15, 17 వయస్సు లోపల బాలబాలికలందరూ చదరంగం క్రీడా పోటీలలో సాయంత్రం నాలుగు గంటల వరకు పాల్గొని తమ అత్యద్భుతమైన ప్రదర్శనను ప్రదర్శించి అవార్డులు, ప్రశంస పత్రాలు, మెడల్స్ దక్కించుకున్నారు. చదరంగం క్రీడల పోటీల కార్యక్రమానికి ఎలికట్ట గ్రామ యువ నాయకుడు, కంటెస్టెడ్ ఎంపిటిసి జి.అభినవ్ మానవతా దృక్పథంతో, క్రీడలపై మక్కువతో క్రీడాకారులందరికి మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించారు. చదరంగం క్రీడల పోటీలలో అండర్ 07 విభాగంలో మొదటి బహుమతి లవిక్ రామ్, ద్వితీయ బహుమతి ఏ. విశ్వ, తృతీయ బహుమతి కె. సుమిత్ కుమార్ లు బహుమతులు సాధించగా, అండర్ 09 విభాగంలో మొదటి బహుమతి కార్తికేయ, ద్వితీయ బహుమతి సాయి కుపాకర్ , తృతీయ బహుమతి ఈశ్విత లు బహుమతులు సాధించగా, అండర్ 11 విభాగంలో మొదటి బహుమతి లాస్య శ్రీ, ద్వితీయ బహుమతి యుజిత్ , తృతీయ బహుమతి ఆర్యామన్ లు బహుమతులు సాధించగా, అండర్ 13 విభాగంలో మొదటి బహుమతి భావిక్, ద్వితీయ బహుమతి శ్రీ హర్షిత్ , తృతీయ బహుమతి భాను తేజ లు బహుమతులు సాధించగా, అండర్ 15 విభాగంలో మొదటి బహుమతి హవీష్ రెడ్డి, ద్వితీయ బహుమతి రమేశ్వరి , తృతీయ బహుమతి అర్షిత్ లు బహుమతులు సాధించగా, అండర్ 17 విభాగంలో మొదటి బహుమతి శ్రీ వర్ధన్ గౌడ్, ద్వితీయ బహుమతి శ్రీ చందన , తృతీయ బహుమతి సిరి వల్లి లు బహుమతులు సాధించగా వారందరికీ చదరంగా పోటీల క్రీడా నిర్వాహకుడు షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరాశి జగన్ షీల్డ్ లు, మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాలు కూడా అందజేశారు. అలాగే ఈ చదరంగా క్రీడ పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు, కేశంపేట్ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి, కొందుర్గు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అగునూరి విశ్వం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ నాయక్, అధిక సంఖ్యలో బాల బాలికలు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**● నివారణ చర్యలు, ముందస్తు ప్రణాళిక రూపొందించాలి ● టీబి నివారణకు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి,పకడ్బందీ చర్యలు తీసుకోవాలి ● ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..**






**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 4:** ప్రస్తుత వాతావరణం పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలకు, ప్రతి ఒక్కరికి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం ప్రచారం నిర్వహించి, వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు జిల్లా కలెక్టర్,బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ రాములు, డాక్టర్ జగదీష్, డాక్టర్ వెంకట్, లతో కలిసి సీజనల్ వ్యాధులు, టీబి నివారణ తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా జిల్లాలోనీ ప్రజలకు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు సమావేశాలు నిర్వహించాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య, విషజ్వరాల పై పూర్తి అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీలు, పట్టణస్థాయిలో మున్సిపల్ వార్డులలో విద్యాసంస్థలలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని, అందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, విద్యాశాఖ,మెప్మా, స్వయం సహాయక బృందాలు,తదితర సాధనాల ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు,జిల్లాలో టిబి నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కాలేజీలు ప్రకటించిందని, జిల్లాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, గ్రామాల వారీగా సర్వే నిర్వహించి, ప్రస్తుతం ఉన్న నివేదికల ప్రకారం ప్రత్యేక మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేయాలని సూచించారు,ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని హాస్పిటల్లో అన్ని వసతులు కల్పించాలని, ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు,ఈ సమీక్ష సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి తుర్కపల్లి సమావేశాన్ని జయప్రదం చేద్దాం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కేంద్రంలో బుధవారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తేది: 06.06.2025 శుక్రవారం నాడు తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో నిర్వహించే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సభ విజయానికి మండల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వెళ్ళడానికి చేయాల్సిన ఏర్పాట్లపై ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఆలేరు అభివృద్ధియే ధ్యేయంగా నిరంతరం పని చేస్తూ తన జన్మదినోత్సవం సందర్భంగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమంలో భాగంగా రు.1500 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారని అన్నారు.

## వారి ఆట.. వారి పాట.. పోరాటాలకు రాచబాట



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 04:** వారి కలం.. వారి గళం.. స్వరాష్ట్ర ఉద్యమ భాస్వరం. వారి ఆట వారి పాట పోరాటాలకు రాచబాట. అటువంటి తొమ్మిది మందికవులు, కళాకారులు, సాహితీవేత్తలలో పద్మశాలిముద్దు బిడ్డ సుద్దాల అశోక్ తేజ కూడా ఒక్కరు కావడం గర్వకారణం, తెలంగాణ ఉద్యమంలో ప్రజల గుండెల్లో నిలిచిన సుద్దాల అశోక్ తేజరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున రూ. కోటి నగదు పురస్కారం రాష్ట్ర ప్రజల తరపున తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకోవడం గర్వకారణం, సుద్దాల అశోక్ తేజ అన్నకి శుభాకాంక్షలు, శుభాభినందనలు తెలిపిన పద్మశాలి సంఘం అధ్యక్షుడు తొర్ర విష్ణు


## వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తవిటి రాము రెడ్డి బామర్ది విహా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశినాద్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యలా కుమారుస్వామి, గుమ్మడి శ్రీను, తవిటి రాముెరెడ్డి, తవిటి రాజు, బడిపేదిగా అనిల్ రెడ్డి, పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 04:** తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి , వికారాబాద్ శాసనసభ్యులు ప్రజల నాయకుడు పేదల పెన్నిధి గడ్డం ప్రసాద్ కుమార్ ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గడ్డం ప్రసాద్‌కి యదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా ఈ నెల జూన్ 6 వతేదీన జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ఆహ్వానించారు.



# ఎడ్యుకేషన్,హెల్త్, న్యూట్రిషన్‌లపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి

● బడిబాట కార్యక్రమం నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి ● విద్యా సంస్థలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలకు తెలియపరచాలి

● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 4:** ఎడ్యుకేషన్,హెల్త్, న్యూట్రిషన్, లపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని,బడిబాట కార్యక్రమం నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలనీ,విద్యా సంస్థలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలకు తెలియపరచాలనీ,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు,బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో,జిల్లా విద్యాశాఖ,మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి జిల్లాలో ప్రారంభం కాబోయే బడిబాట కార్యక్రమం, ఎడ్యుకేషన్, హెల్త్, న్యూట్రిషన్, తదితర అంశాలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్య ఆరోగ్యం న్యూట్రిషన్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని ప్రభుత్వ వసతి గృహాలు పాఠశాలలు విద్యాసంస్థలలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వాటి యొక్క ప్రాముఖ్యత క్షేత్రస్థాయిలో మండల ప్రత్యేక అధికారులు, యుద్ధ ప్రాతిపదికన ఈ అంశాలపై శ్రద్ధ పెట్టి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను అందించాలని సూచించారు,ఈనెల లో ప్రభుత్వ పాఠశాలలో పునర్ ప్రారంభం నేపథ్యంలో ఆరవ తేదీ నుండి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా మండల స్థాయి గ్రామస్థాయిలో జరుగుతుందని అందుకు సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు,ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న నూతన సాంకేతిక టెక్నాలజీ విద్య క్రీడా సాంస్కృతిక తదితర అంశాలను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసిందని తెలిపారు, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని ప్రచారంతోపాటు బాధ్యతాయుతంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు,అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్న పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు, న్యూట్రీషియన్ ఫుడ్ ను అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు,జిల్లాలో ఎడ్యుకేషన్ హెల్త్ న్యూట్రిషన్ పై యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేయాలని సూచించారు,సబ్జెక్టుల వారీగా అత్యుత్తమ బోధనలు అందించడం జరుగుతుందని ఇప్పటికే ప్రిన్సిపల్ లకు సబ్జెక్టు టీచర్లకు క్షేత్రస్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని అన్నారు,ప్రతి ఒక్కరూ స్వయం సహాయక బృందాలు,మెప్మా తదితర మహిళా సంఘాలు వారి యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని కోరారు,ప్రభుత్వ సూచించిన ప్రకారం జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ బడుల్లో చేరే పిల్లల హాజరు శాతం పెంచాలని ఆయన కోరారు,అనంతరం ప్రత్యేక అధికారుల యొక్క సలహాలు సూచనలు తీసుకొని ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులను ఆయన ఆదేశించారు,ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, ప్రత్యేక అధికారులు పురుషోత్తం, భీమ్లా నాయక్, వెంకటేశ్వర్లు,విజయనిర్మల, హరిప్రసాద్, నరసింహస్వామి, కిరణ్ కుమార్, నరసింహమూర్తి, జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సభకు వేలాదిగా తరలివచ్చి విజయవతం చేయండి

**- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 04:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామ వేదికగా సుమారు 1500కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర శాఖల మంత్రులు రానున్న నేపథ్యంలో బహిరంగ సభ స్థలాన్ని, ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ జూన్ 6 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,అలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం కోసం వస్తున్న సందర్భంగా సభ స్థలాన్ని, ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు.తెలంగాణ ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపి వాటిని ఆచరణలో చూపిస్తున్నారని అన్నారు.ఈ మెరుకు ప్రతి ఎమ్మెల్యేతో మాట్లాడి కొన్ని సంవత్సరాలుగా శాశ్వతంగా నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలపడం జరిగిందన్నారు.ఆలేరు నియోజకవర్గానికి 1500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందని. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఇతర మంత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం నుండి 6 తారీకు జరగబోయే బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా కాకుండా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున భువనగిరి నియోజకవర్గం నుండి యువకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున వస్తున్నట్లు తెలిపారు. 30 ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న గంధమల్ల ప్రాజెక్టు 700 కోట్లతో, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 200 కోట్లతో, యాదాద్రి మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 183 కోట్లతో, యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి కోసం 100కోట్లతో ,సిఆర్ఆర్-ఎంఆర్ఆర్-ఆర్%ఉ%బి నిధులు 80 కోట్ల రూపాయలతో, యాదగిరిగుట్టలో వేద పాఠశాల నిర్మాణానికి 46 కోట్లతో, వేర్ హౌస్ గోదాముల 20 కోట్లతో, కొలనుపాక, కాల్వపల్లి, హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాల కోసం 15 కోట్లతో, అదేవిధంగా మోటకొండూరును కేవలం మండలంగా చేసి గత ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని, అందుకే ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల కోసం మూడు ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. వీటన్నింటిని శంకుస్థాపన చేసేందుకు జూన్ 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామానికి రానున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం ఉమ్మడి నల్గొండ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు , ప్రజాప్రతినిధులు, యువకులు, తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు.




## ఏసీబీ ట్రాప్‌లో చిక్కిన మంచిర్యాల మండల సర్వేయర్ మంజుల

**తొలి అక్షరం/మంచిర్యాల జూన్ 3:** మంచిర్యాల జిల్లా మండల కార్యాలయంలో ఏసీబీ ట్రాప్‌లో చిక్కిన మంచిర్యాల మండల సర్వేయర్ మంజుల, చైన్ మాన్.తహసీల్దార్ కార్యాలయంలోనే రైడ్ చేసిన అవినీతి నిరోధక శాఖ.ఏసీబీ అధికారుల అదుపులో మంజుల లక్ష రూ.లు లంచం డిమాండ్ చేయడంతో బాధితులు ఏసీబీని ఆశ్రయించడం జరిగినది.అధికారులకు ఫిర్యాదు చేయగా వారు వచ్చి లంచం తీసుకుంటుండగా పట్టుబడినట్లుగా సమాచారం ఇచ్చారు. ల్యాండ్ సర్వే రిపోర్ట్ కోసం నెల రోజుల క్రితం 10000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఫోన్ పే ద్వారా 15,600 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇంకా 30,000 అదనంగా ఇవ్వమని కోరడం జరిగింది.వీరి మీద ఆర్ సి ఓ కేసు నమోదు చేయడం జరిగింది. వీరిని కరీంనగర్ కు తరలించడం

## నూతన గృహ ప్రవేశానికి పాల్గొన్న ఎమ్మెల్యే

**తొలి అక్షరం/మహబూబ్ నగర్ /జూన్ 04:** జిల్లా కేంద్రం లోని రిపోర్టర్స్ కాలనీకి చెందిన సాక్షి దినపత్రిక రిపోర్టర్ పల్లెలోని యాదయ్య నూతన గృహప్రవేశానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పల్లెమోని యాదయ్య కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, ఖాదరయ్య , శ్రీను, బ్యాగరి చెన్నయ్య, మేకల శివ, పల్లెమోని అంజిలయ్య, ప్రశాంత్, యేసు తదితరులు పాల్గొన్నారు.

## నటుడు అశోక్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన అభిమాని

**తొలి అక్షరం/గోదావరిఖని: జూన్ 04:** అమేజింగ్ స్టార్ అశోక్ వేముల జన్మదినం సందర్భంగా గోదావరిఖని సప్తగిరి కాలనీ కి చెందిన డైరెక్టర్ ప్రొడ్యూసర్, యాక్టర్ కొల్లురి ప్రసాద్ శారద నగర్ లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మంగళవారం రక్తదానం చేశారు. హీరోగా విభిన్నమైన పాత్రలు పోషించి మెప్పించి యూట్యూబ్ చరిత్రలోనే ఎన్నో అద్భుతమైన వేషధారణలతో అలరిస్తు ఒక ప్రొడ్యూసర్ గా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎందరో నటీనటులకు, డైరెక్టర్ల కు అవకాశాలు కల్పించిన గొప్ప మనసున్న అశోక్ వేముల అమేజింగ్ స్టార్ జన్మదిన సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ ను పలువురు అభినందించారు.



## 6న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

● ఆహ్వాన పత్రిక అందుకున్న బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి



**తొలి అక్షరం/హైదరాబాద్:** పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మూడు చింతలపల్లి ఆలయ ఆవరణలో జూన్ 6న జరిగే పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ని ఆలయ కమిటీ ప్రతినిధులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి భూత భవిష్యత్తు వర్తమానం ముందే చెప్పారని తెలిపారు. 400 సంవత్సరాల క్రితమే జరిగేది జరగబోయేది వివరించారని అలాంటి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేయాలని కోరారు. జూన్ 6న ఆలయ వార్షికోత్సవం తో పాటు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ చారి, జహంగీర్, ఆంజనేయులు, నామాల వెంకటేష్ చారి, బంగారు తిరుమల చారి, మునిగంటి నరసింహ చారి, బాషపల్లి రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలను సందర్శించి పరిశీలించిన ఎమ్మెల్యే

● పట్టింపు లేని అధికారులపై ఆగ్రహం

**తొలి అక్షరం/వనపర్తి/జూన్ 04:** సమస్యలపై అధ్యాపకులతో ఆరాసమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచననిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరికవనపర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం వనపర్తి తూడి మేఘారెడ్డి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళాశాల అధ్యాపకులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కళాశాల పూర్తిగా శిథిలావస్థకు చేరిందనీ, తరగతి గదులు మరుగుదొడ్లు, ల్యాబ్ గదులు, కంప్యూటర్ ల్యాబ్ గదులు, పూర్తిగా శిథిలమైపోయాయని, నీటి వసతి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మౌలిక వసతులు కల్పిస్తే నూతన భవనాలు నిర్మించే వరకు విద్యాభ్యాసాన్ని ఇక్కడే కొనసాగిస్తామని అధ్యాపకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే వారం రోజుల్లో కళాశాలలోని ప్రతి సమస్యను పరిష్కరించాలని అందుకు కావలసిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మార్చ్ 2వ తేదీన ఇక్కడ అధునాతన హంగులతో నూతన విద్యాలయాల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని అతి త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.


## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 04:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని దామెర గ్రామంలో సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలం, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 18 నెలల ప్రజా పాలనలో బాగంగా నియోజవర్గంలో ఇంత మంది పేదలకు ఇళ్ల నిర్మాణ పత్రాలు పంచడం సంతోషం. గత కాంగ్రెస్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లే వెళ్లే తప్ప పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ లో ఒక్క ఇల్లు కూడా కట్టించలేదు. నియోజక వర్గానికి 10 వేల ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది.ఇంకా ఎంతో మంది పేదలు ఇండ్లు లేక బాధపడుతున్నారు.ఎవరు అధైర్యపడొద్దు ప్రతి పేదవారికి ఇల్లు ఇప్పించే బాధ్యత నాది. గత ప్రభుత్వంలో దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వారి పార్టీ వాళ్ళకే ఇచ్చింది, కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీలకతీకంగా పథకాలు అమలు చేస్తున్నాం.

## భువనగిరి టౌన్ నూతన సీఐ రమేష్‌ని సన్మానించిన పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 04:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి టౌన్ నూతన సీఐ రమేష్ ని ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్. వారు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ అగ్రవర్ణ పేదలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, త్వరలో ఎలక్షన్స్ ఉన్నందున రాజకీయ ఒత్తులకు లోన్ అవుతున్నందున టౌన్ లో పోలీస్ పీకేట్లు ఏర్పాటు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు.ఈ సమావేశంలో శ్రీరామ్ శరత్, కంఠం కిషోర్ పటేల్, నర్సింగ్ రావు ,విజయ్ గౌడ్ పాల్గొన్నారు.



# మరోమారు కోరలు చాస్తోన్న కరోనా



ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్... మళ్లీ మెల్లగా విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే దేశంలో నాలుగువేల కేసులు నమోదైనట్లు సమచారం. అలాగే మరణాలుకూడా నమోదవుతున్నాయి. ఇది అంత డేంజర్ కాదంటున్నా తీవ్రతను తక్కువ చేయడా నికి లేదు. అలాగే తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా కలకలం మొదలైంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో అత్యధికంగా ఎన్‌బి.1.8.1, ఎల్ఎఫ్.7 వేరియంట్లు వున్నట్లు నిపుణులు గుర్తించారు. అయితే, గతంలో మాదిరిగా ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, ఆయాసం, నీరసించిపోవడం వంటి లక్షణాలు ఇప్పుడు లేవు. ఈ వేరియంట్లు- అంత ప్రమాదకరమైనవి కావని, అయినప్పటికీ... అప్రమత్తంగా వుండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, కొత్తగా వచ్చే ఈ కరోనా తీవ్రమైనదో, సాధారణమైనదో... ఇప్పుడే చెప్పలేము. మున్ముందు దీని తీవ్రత తెలియనుంది. పేదరికం, వాతావరణ కాలుష్యం వంటి అనేక రుగ్మతలు మానవాళిని చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వని విపత్కర పరిస్థితిలో 'మళ్లీ కరోనా' మహమ్మారి కోరలు చాస్తోంది. సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినా కరోనా మానవాళిని వణికించింది. ఇది మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, వైద్య రంగాన్ని సవాల్ చేసిందంటే అతిశయోక్తి కాదు. కరోనా మళ్లీ వచ్చిందని ఆందోళన పడేకంటే, గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాటు, అప్రమత్తత, జాగ్రత్త, పరిశుభ్రత అనే ఆయుధాలతో దీన్ని ఎదుర్కోవాలి. పరిశుభ్రత, పరిసరలాల శుభ్రత వంటివి ప్రధాన ఆయుధంగా గుర్తించాలి. గత కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వున్నాయని ఆస్ట్రాజెనెకాయే ఒప్పుకోవడంతో, కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారు కేసులు వేసిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీలు, ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజాధనం దోచేశారనే వార్తలూ వచ్చాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా విజృంభిస్తోందన్న వార్తలు ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు వేవ్‌లలో సాగిన మహోత్పాతం పీడకలగా వెంటాడు తున్న తరుణంలో... రోగ విస్తృతి, ప్రభావం, నివారణ వంటి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు భరోసా యివ్వాల్సి ఉంది. అలాగే ప్రజలను అప్రమత్తం చేయల్సిన అవసరం ఉంది. రెండు వేవ్‌ల నుంచి పొందిన గుణపాఠం.. ఒక అనుభవంగా తీసుకుని ప్రజలు మసులకుంటే మంచిది. మళ్లీ కరోనా వచ్చిందని భయపడేకంటే... అప్రమత్తంగా ఉండి ముందుకు సాగాలి. ఎందుకంటే వైరస్‌లు వస్తూ పోతుంటాయి. మనం జాగ్రత్తలు తీసుకుంటూ జీవత గమ్యాన్ని సాగించాల్సి ఉంది. ఒకానొక కాలంలో ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణింపబడి, ఎన్నో ప్రాణాలను బలితీసుకున్న కలరా నిర్మూలన జ్ఞాపకాలను తన మూలాల్లో నిలుపుకొని, సజీవ చిత్రంగా మన ముందు నిలిచిన చార్మినార్ లాగే, రెండు వేవ్‌లలోనూ ప్రాణాలను బలిగొన్న కరోనా జ్ఞాపకాలు ఇంకా మెదలుతూనే వున్నాయి. జీవితంలో ఎదురయ్యే ప్రతి విపత్తూ... మనం ఎలా స్పందించామనే దానిపైనే ఆధారపడి వుంటుంది. ప్రగతికి నూతన వారధి నిర్మిస్తూ, అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్న మనిషి... కరోనాకు చరమగీతం పాడటంలోనూ అప్రమత్తుడేనని నిరూపించాల్సిన సమయం ఇది. కరోనా ప్రభావం ఎంతకాలం ఉంటుందన్న దానికి సమాధానం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరగడం ఆందోళన కలిగింస్తోంది. కొత్త వేరియంట్ విజృంభణతో మళ్లీ ఆంక్షల దిశగా పయనిస్తామా అన్న ఆందోళన కలుగుతోంది. కరోనా తీవ్ర రూపం దాల్చి, మరోమారు ప్రపంచం స్తంభిస్తే ఉత్పత్తి పడిపోవడం, వస్తు వినియోగం పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా భారత్ లాంటి దేశాలు అతలా కుతలం అవుతాయ. ఇది కూడా మన ఆర్థిక వ్యవస్థకు భారంగానే చూడాలి. గత రెండు వేవ్‌లలో వ్యాపార, వాణిజ్యాలు మొత్తం దెబ్బతిన్నాయి. చిరు వ్యాపారులు ఆదాయం లేక చితికి పోయారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావడం ఇష్టం లేక ..గత్యంతరం లేక యధావిధిగా తమ జీవనాధారం కోసం పనుల్లో దిగక తప్పని పరిస్థితిని చూశాం. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు స్వారీ చేస్తున్నాయి. కరోనా ప్రభావం ఉపాధి, ఉద్యోగుల పనిగంటలు, వేతనాల కోతలకు దారితీయవచ్చని ఇప్పటికే అనుభవంలోకి వచ్చింది. కరోనా నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి ప్రవేశించిన సందర్భాన్ని చూశాం. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం వణికి పోతున్నారు. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతిరోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. తాజా వేరియంట్ అంత ప్రమాదకారి కాదని ఒకవైపు..జాగ్రత్తగా ఉండాలని మరోవైపు వస్తున్న హెచ్చరికల మధ్య ప్రజల జీవితాలను భయాందోళనలోకి నెడుతోంది. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో తాజా కరోనా వ్యాప్తి ఆందోలన కలిగించేదే. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచనే అవుతుంది. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ కొత్త రకం వైరస్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకమని నిపుణులు అంటున్నారు. అయితే గతంలో తీసుకున్న ముందు జాగ్రత్తలే ఇప్పుడు కూడా తీసుకుంటే మంచిది. మాస్కులు ధరించడం, దూరం పాటించడం, పరిశుభ్రతకు పెద్దపీట వేయడం వంటివి ఎల్లవేళలలా అవసరమని గుర్తించాలి.

---

## కెసిఆర్ పాలన నాటి
# అభివృద్ధి ఏదీ..?

● మాజీమంత్రి వేముల విమర్శలు

**నిజామబాద్,జూన్4:** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ నాటి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పల్లె ప్రగతికార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మాజీ మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. దేశానికి ఆదర్శంగా కెసిఆర్ కార్యక్రమాలు ఉన్నాయని అన్నారు. విద్యుత్, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేసిన ఘనత దేశంలో కెసిఆర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత గ్రామాలను అభివృద్ధి బాట పట్టించేందుకే సీఎం కేసీఆర్ పల్లెప్రగతికి రూపకల్పన చేశారన్నారు. కాళేశ్వరంతో గోదావరి జలాలను మళ్లిస్తే ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. దీనికితోడు కెసిఆర్‌పై విచారణకు పూనుకోవడం సరికాదన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రధాని మోదీ.. తెలంగాణకు చేసిందేమీలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. పల్లె, పట్టణాల్లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి జరిగిన ఆభివృద్ధిని చూస్తే ప్రధాని మోదీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి చేసిందేమీ లేదని అన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచారని, అది చూసి ఓర్వలేకే ఇప్పుడుకాంగ్రెస్ కూడా నిందలు మోపుతోందని అన్నారు. తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలతో, ఆ పార్టీ నేతలతో రాష్ట్రానికి ఒరిగింది శూన్యమని మండిపడ్డారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటంచేసి తెలంగాణ సాధించిన కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా, అన్ని రంగాల్లో దిక్సూచిలా నిలిపారని ఎమ్మెల్యే వేములప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచారని తెలిపారు. ఎందరో యువకులు తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగులు సమైక్యపాలకులకు ఎదురొడ్డి ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. తెలంగాణ సిద్ధించాక కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకుని జనరంజక పాలన అందించారన్నారు. రైతుబంధు, మిషన్‌భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబీమా లాంటి పథకాలను మీరు కూడా అమలు చేయండి అంటూ కేంద్రం, ఇతర రాష్ట్రాలకు సూచించే స్థాయికి తెలంగాణను కేసీఆర్ ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమపాళ్లలో తీసుకెళ్లారని తెలిపారు. ఏ రాష్ట్రం అయినా అభివృద్ధి చెందింది అనడానికి మూడు కొలమానాలు ముఖ్యమని, అవి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ పెరుగుదల, విద్యుత్ వినియోగం అని చెప్పారు. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో చేసింది శూన్యమనిఅన్నారునిత్యంకెసిఆర్‌నుతిట్టి పోయడానికే సమయం కేటాయిస్తున్నారని మండిపడ్డారు.



---

# బాలు స్వరం వినని లోగిలి లేదేమో



● తెలుగువారింట నిత్యం ఆయన స్వరాలే

● జయంతి సందర్భంగా నివాళి

**నెల్లూరు,జూన్4:** గానగంధర్వుడి గళం వినిపించని రోజు...మనం ఆయన పాటలు పాడుకోని ఉదయం ఉండదేమో. నిత్యం సంకీర్తనలా బాలసుబ్రమణ్యం మన జీవితంలో చెరగని ముద్రవేశారు. 1946, జూన్ 4న నెల్లూరు జిల్లా కోనేటమ్మ పేట గ్రామంలో సాంబమూర్తి, శకుంతలమ్మ దంపతులకు రెండో సంతానంగా జన్మించారు. ఇంజనీర్ కావాలనుకున్నారు. కానీ తండ్రి కోరిక మేరకు గాయకుడయ్యారు. ఎస్పీ బాలు తండ్రి సాంబమూర్తి హరికథా కళాకారుడు. ఆయన భక్తిరస నాటకాలూ ప్రదర్శిస్తూండేవారు. అలా బాలుకి చిన్ననాటి నుంచే సంగీతం మీద ఆసక్తి.. అనురక్తి పెరిగాయి. దీంతో ఆయనకి తండ్రే తొలి గురువు అయ్యారు. ఐదేళ్ల వయసులో భక్త రామదాసుః నాటకంలో తండ్రితో కలిసి బాలు నటించారు. అలా మొదలైన బాలు సీంగీత ప్రయాణం అప్రతిహతంగా సాగింది. కరోనా మహమ్మారి రాకతో బాలు అనంత లోకాలకు వెళ్లారు. బాలు జయంతి సందర్భగా ఆయనను స్మరించుకోవడం ఓ మంచి అవకాశం.

వెండితెర తెలుగు పాటపై ఆయనది చెరగని ముద్ర. ఐదు దశాబ్దాలకు పైగా 40 వేల పైచిలుకు పాటలు పాడిన బాలూ మనందరి ఇంటి వెలుగయ్యారు. ఘంటసాల మాస్టార్ తరవాత ఇంతగా ప్రాచుర్యం పొందింది బాలు మాత్రమే. .. ప్రతినిత్య ప్రవాహంగా.. అనేక భాషల్లో...అనేక యాసల్లో.. బాలు గానామృతం మార్మోగుతూనే ఉంది. శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం.. ఎస్.పి.బాలు.. భౌతికంగా దూరమైనా ... అమరంగా.. ఆ పాత మధురంగా... ఆ గాన గంధర్వం.. అలరిస్తూనే ఉంటుంది. ఆయన గాత్రం నిత్య యవ్వనంతో చివరివరకూ తొణికిసలాడుతూనే ఉంది.. అన్ని రకాల పాటలు పాడగలగడం ఆయనకున్న ప్రత్యేకత. 50 వసంతాలుగా వేలాది పాటలను తన స్వరంలో మాధుర్యాన్ని చిలికించి పలికించారు. అదే ఆయనకు తిరుగులేని అవార్డు. బాలసుబ్రహ్మణ్యం గాయకుడి మాత్రమే కాదు.. నటుడిగా, డబ్బింగ్ కళాకారుడిగా.. బహుముఖ ప్రజ్ఞాశాలి.. ఆయన భౌతికంగా దూరమైనా.. ఆయన స్వరం ఎప్పటికీ సజీవంగా నిత్యం అలరారుతోంది. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం తెలుగు సినీ సంగీతంలో ఓ ఆణిముత్యం. ఘంటసాల తరువాత అంత స్థాయిలో పేరొందిన ఏకైక గాయకుడు బాలు. కథా నాయకుల గొంతుకు తగినట్లు- తన గాత్రం వారి స్వరంలో పాడడం ఆయనకున్న టాలెంట్. చాలామంది నటులకు ఆయన వారి హావభావాలకు, నటనా శైలులకు అనుగుణంగా పాటలు పాడి జీవం పోశారు. ఘంటసాల అతి చిన్న వయసులో మరణించడంతో తెలుగు సినిమా పాటలకు లోటు ఏర్పడింది. ఆ ఖాళీని ఎస్పీ బాలు పూడ్చారు. ఆయన తన గళంతో పాత్రలకు ప్రాణం పోశారు. బాలు సినీ జీవితం ః శంకరాభరణంః సినిమాతో పూర్తిగా మారిపోయింది. అప్పటివరకు మాస్ గీతాలకే పరిమితమైన బాలు.. ఈ సినిమాలో సాంప్రదాయ సంగీతాన్ని సైతం అద్భుతంగా పాడగలరని నిరూపించుకున్నారు. సంగీత పండితుల ప్రశంసలను పొందారు. ఆయన పాటలు పాడడమే కాదు... పాటలకు బాణీలు కట్టేవారు. పాత్రలకు డబ్బింగ్ చెప్పారు. కెమేరా ముందుకొచ్చి నటించారు. మంచి కథలకు నిర్మాతయ్యారు. ప్రతిభావంతులైన కొత్తతరం గాయనీ గాయకులను వెలికితీసి, మెరుగుపెట్టి మట్టిలోని మాణిక్యాలను వెలుగులోకి తెచ్చారు. అందుకే, భారతీయ సినీ నేపథ్య గాయకుల్లో బాలూది ఓ ప్రత్యేక చరిత్ర.

---

# వైపరీత్యాల సుడిలో ఈశాన్య రాష్ట్రాలు

సాధారణంగా జూన్ 1 నాటికి కేరళలో నైరుతి పవనాలు ప్రవేశిస్తాయని, జూన్ 5 నాటికి ఈశాన్య రాష్ట్రాలకు చేరుకుంటాయని అనుకున్నారు. కానీ కేరళలో రుతుపవనాలు ముందుగానే ప్రవేశించాయి. రైతులంతా నైరుతికి స్వాగతం పలికారు. కానీ కేరళ నుంచి రుతుపవనాలు ఉధృతంగా ప్రవేశించి తదుపరి ఉత్తర దిశగా పయనించి అపార విధ్వంసాన్ని సృష్టించాయి. రుతుపవనాల్లో ఇది అరేబియా సముద్ర విభాగం. కేరళలో ప్రారంభమైన ఒకటి రెండు రోజుల తరువాత కొన్ని సార్లు ఏకకాలంలో బంగాళాఖాతం విభాగం రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల నుంచి ఈశాన్య రాష్ట్రాల్లో తరచుగా ప్రవేశించడం జరుగుతుంది.అయితే ఈ తూర్పు ప్రారంభం వరదలకు, కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతోంది. సాధారణంగా జూన్‌లో వర్షపాతం ఎక్కువగా ఉంటుందని అనుకుంటారే తప్ప వరదల బీభత్సం ముంచుకొస్తుందని అనుకోరు. వాతావరణ విభాగం కూడా సాధారణం కన్నా తక్కువగానే వర్షపాతం ఈశాన్య రాష్ట్రాల్లో ఉంటుందని అంచనా వేసింది. కానీ రుతుపవనాల ప్రాథమిక స్థాయి దేశంలోని మిగతా రాష్ట్రాల కన్నా ఈశాన్య రాష్ట్రాల్లోనే ఎక్కువగా కనిపించింది. ఎందుకు ఈ విధంగా జరుగుతోంది? ఏడాది పొడుగునా నీటికి కరువై, ఒక్కసారి ఈ విధంగా కుంభవృష్టి కురుస్తుండడం ఒక సవాలుగా మారింది. అయితే అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య కాలంలో కూడా ఈశాన్య రాష్ట్రాల్లో చిన్నపాటి రుతుపవనాల వంటి వాతావరణం కనిపించింది. ఏడాది పొడుగునా ఈశాన్య రాష్ట్రాల దుర్బలత్వాన్ని అంచనా వేసి ఒక ప్రణాళికను రూపొందించడం అవసరం. చారిత్రకంగా దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి అంతగా జరగలేదు. భౌగోళిక పరిస్థితులు ఒక సవాలుగా నిలవడం ఒక కారణం. బాధిత రాష్ట్రాలనన్నిటినీ కలుపుకుని కేంద్రం క్రమబద్ధమైన సమీక్ష నిర్వహించాలి. ఏటేటా వరదలు, కొండచరియలు విరిగిపడడం వంటి వైపరీత్యాలతో అపార ప్రాణనష్టం జరగకుండా, అలాగే విధ్వంసం సంభవించకుండా నివారించడానికి స్థిరమైన దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించడం తప్పనిసరి. నైరుతి పవనాల ప్రభావంతో గత వారం రోజులుగా ఈశాన్య రాష్ట్రాల్లో కుండపోతగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. సిక్కి, అసోం, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాలాండ్, మేఘాలయల్లో కుంభవృష్టి కారణంగా ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఇళ్లు కూలుతున్నాయి. ఈ బీభత్సానికి ఈశాన్య రాష్ట్రాల్లో దాదాపు 34 మంది ప్రాణాలు కోల్పోయారు.



# 15 ఏళ్లు పూర్తి చేసుకున్న వేదం

**• నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న అల్లు అర్జున్**



అల్లు అర్జున్ కెరీర్ ను మలుపుతిప్పిన చిత్రాలలో 'వేదం' ఒక్కటి. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2010 జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. అల్లు అర్జున్ తో పాటుగా మంచు మనోజ్, అనుష్క, లేఖా వాషింగ్టన్ ప్రధాన పాత్రలు పోషించగా ప్రతి ఒక్కరి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ముఖ్యంగా అప్పటికే స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న అనుష్క ఈ మూవీ వేశ్య పాత్రలో కనిపించడం కోసం పెద్ద రిస్క్ చేసింది. తమిళంలోను రీమేక్ చేశారు. అయితే తాజాగా ఈ సినిమా వచ్చి నేటికి 15 ఏండ్లు పూర్తి చేసుకుంది.సినిమాను గుర్తు చేసుకుంటూ అల్లు అర్జున్ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. వేదం' మూవీ నా కెరీర్‌లో ఒక విభిన్నమైన చిత్రం. ఈ సినిమాను ఎంతో నిజాయితీగా తీసినందుకు దర్శకుడు క్రిష్ జాగర్లమూడికి నా కృతజ్ఞతలు. అలాగే నాతో పాటు– నటించిన అనుష్క శెట్టి, మంచు మనోజ్, మనోజ్ బాజ్‌పాయ్‌తో పాటు– ఇతర నటీనటులతో కలిసి పని చేయడం ఎంతో ప్రత్యేకం. ఈ సినిమాను నిర్మించిన శోబు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేనికి, సంగీతం అందించిన ఎం.ఎం. కీరవాణికి, ఇంకా చిత్రబృందం మొత్తానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు . చివరగా, ఈ సినిమాను ఆదరించి, ఎప్పటికీ నిలిచిపోయే చిత్రంగా మార్చిన అభిమానులందరికీ కృతజ్ఞతలు' అని తెలిపారు అల్లు అర్జున్. అలాగే ఈ మూవీ టైం ఫోటోలు కూడా పంచుకున్నాడు.

# గుడ్ వైఫ్ వెబ్ సిరిస్‌తో వస్తోన్న ప్రియమణి



ఒక్కప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పిన ప్రియమణి.. ప్రజెంట్ రీ ఎంట్రీ ఇచ్చి సిల్వర్ స్క్రీన్, స్మాల్ స్క్రీన్, డిజిటల్ స్క్రీన్ అని తేడాలు చూడడం లేదు. తనకు నచ్చిన కథలు ఎక్కడ లభిస్తే అక్కడ యాక్ట్ చేస్తుపోతుంది. రీసెంట్ గా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ ఆమెకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టగా.. తాజాగా 'గుడ్ వైఫ్' అనే వెబ్ సిరిస్‌తో రాబోతుంది ప్రియమణి. అమెరికన్ వెబ్ సిరీస్ 'ది గుడ్ వైఫ్' ఆధారంగా ఈ వెబ్ సిరీస్ రూపొందినట్లు– సమాచారం. సెక్స్ కుంభకోణంలో చిక్కుకున్న తన భర్తను రక్షించేందుకు ఓ మాజీ లాయర్ చేసిన పోరాటం నేపథ్యంలో అదిరిపోయే థ్రిల్లింగ్, ఎమోషనల్ డ్రామాగా ఉండనుంది. త్వరలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సిరీస్ కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కాగా ఈ మూవీలో ప్రియమణి లుక్ చాలా డిఫరెంట్ గా ఉంది. సాధారణంగా పాన్ ఇండియా రిలీజ్ అంటే హిందీతో పాటు– దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఇలా విడుదల చేస్తూ వస్తున్నారు. కానీ ఇప్పుడు ఈ సిరీస్ రిలీజ్ అంతకు మించి అని చెప్పాలి. హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలతో పాటు– మరాఠీ, బెంగాలీలో కూడా సిరీస్ స్ట్రీమింగ్ చేయనున్నట్లు– జియో హాట్ స్టార్ ఓటీటీ పేర్కొంది.

# థగ్‌లైఫ్‌తో అభిరామి రీ ఎంట్రీ

**• లిప్‌లాక్ సీన్లలో కమల్‌తో ముద్దులాట**




చిత్రపరిశ్రమలో మరోమారు సీనియర్ హీరోయిన్ అభిరామి పేరు బాగా వినపడుతుంది. మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ హీరోగా తెరకెక్కిన 'థగ్‌లైఫ్' మూవీతో అభిరామి కమల్ సరసన నటించి తిరిగి ఫామ్ లోకి వచ్చింది. జూన్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. అయితే ఈ ట్రైలర్‌లో ముఖ్యంగా కమల్ హాసన్, అభిరామి మధ్య ఘాటైన లిప్‌లాక్ సీన్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. దీంతో ప్రజెంట్ జనరేషన్ వారు ఈ హీరోయిన్ గురించి సెర్చింగ్ మొదలు పెట్టారు.. కేరళకు చెందిన అభిరామి అసలు పేరు దివ్య గోపికుమార్. 1995లో 'కథపురుషన్' అనే మలయాళ సినిమాలో బాలనటిగా కనిపించి ఆ తర్వాత హీరోయిన్‌గా మారింది. తెలుగులో 'థ్యాంక్యూ సుబ్బారావు', 'చార్మినార్', 'చెప్పవే చిరుగాలి' వంటి సినిమాల్లో నటించారు. ఇక 2009లో రాహుల్ పవనన్‌తో ఆమె వివాహం జరిగి, దాదాపు పదేళ్ల పాటు– సినిమాలకు దూరంగా ఉన్న అభిరామి.. 2014లో తిరిగి రీ ఎంట్రీ ఇచ్చారు. నాటి నుంచి తన వయసు, ఇమేజ్, అనుభవాన్ని దృష్టిలో పెట్టు–కుని కథాబలమున్న చిత్రాలనే చేస్తూ వస్తున్నారు అభిరామి. కానీ అందం విషయంలో మాత్రం అలాగే ఉంది . 40 ఏళ్ళు దాటిన కూడా ఇప్పటికి యంగ్ లుక్ లో మెరుస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా తనకు సంబంధించిన ఫోటోలు పంచుకుంది.

# సిద్ధూ జొన్నలగడ్డ పెద్ద మనసు

**• పారితోషికంలో సగం రిటర్న్**



సిద్దు జొన్నలగడ్డ పెద్ద మనసు చాటుకున్నాడు. ఇచ్చిన పారితోషికంలో సగం తిరిగి ఇచ్చేసి నిర్మాతను ఆదుకున్నాడు. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో, సిద్దు జొన్నలగడ్డ హీరోగా వచ్చిన చిత్రం 'జాక్'. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి వరుస హిట్స్ తర్వాత సిద్ధూ నటించిన ఈ మూవీ, ప్రేక్షకుల అంచనాలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా ఊహించని విధ్ధంగా ఫ్లాప్ అయ్యింది. నైజాం తో పాటు– కొన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూటర్లు చాలా లాస్ అయ్యారు. ఈ నేపథ్యంలో నిర్మాతను ఆదుకోవడానికి హీరో ముందుకు వచ్చారు. జాక్' సినిమాకు గాను సిద్దు జొన్నలగడ్డ ఎనిమిది కోట్ల రూపాయల పారితోషికం అందుకోగా, తాజా సమాచారం ప్రకారం తన పారితోషికం నుంచి సగం, అంటే 4 కోట్ల రూపాయలు నిర్మాతకు తిరిగి ఇచ్చి, తన పెద్ద మనసును చాటు–కున్నాడు. ఈ చర్య సినీ పరిశ్రమలో అరుదైన, ఆదర్శనీయమైన ఉదాహరణగా నిలిచింది. సిద్దు ఈ విధమైన బాధ్యతాయుతమైన, నీతిగల నిర్ణయంపై.. నెటిజన్లు, సినీ ప్రముఖులు, అభిమానులు అందరూ ఆశ్చర్యపోయి, అతని మంచితనాన్ని ఆకాశాని కెత్తేస్తున్నారు. సోషల్ మీడియాలో సిద్దు గురించి ప్రశంసలు కురుస్తున్నాయి. 'సిద్దు లాంటి నటు–లు నిర్మాతలకు అండగా నిలిస్తే, సినీ పరిశ్రమ మరింత విజయవంతమవుతుంది' అని అభిమానులు, విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చర్య సిద్దు జొన్నలగడ్డను కేవలం ఒక నటు–డిగా కాక, ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా, సినీ పరిశ్రమకు ఆదర్శంగా నిలిపింది.



# సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ బర్త్‌డే

**- విషెస్ చెప్పిన ఎన్టీఆర్, ప్రభాస్**

తొలి సినిమాతోనే తన ప్రత్యేకతను చాటుకొని కేజీఎఫ్‌తో ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. 'సలార్'తో తన టాలెంట్‌తో అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్నారు. జూన్ 4న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ , ప్రభాస్‌లు విషెస్ చెప్పారు. మీ మాటల కంటే.. మీ విజన్ ఎక్కువగా మాట్లాడుతుంది. తెరపై మీ మ్యాజిక్ చూసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్'తో సూపర్ హిట్‌ను అందుకున్న ప్రభాస్ కూడా విషెస్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే మై సలార్. సలార్ పార్ట్2లో మరింత విధ్వంసం చేయడానికి ఎదురుచూస్తున్నా. లవ్యూ అని తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. నిర్మాణ సంస్థలు కూడా ప్రశాంత్ నీల్ ఫొటోలు షేర్ చేస్తూ విషెస్ చెబుతున్నాయి. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో తీయనున్న సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత 'సలార్ 2' పనులు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఇక 18 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కప్పు గెలవడంపై ప్రశాంత్ నీల్ భావోద్వేగానికి గురయ్యారు. ఆనందంతో ఎగిరి గంతేశాడు. ఈ వీడియోను ఆయన సతీమణి లికితా రెడ్డి ఇన్‌స్టాలో షేర్ చేస్తూ.. 'క్రేజియెస్ట్ క్రికెట్ ఫ్యాన్‌కు ఇది పర్‌ఫెక్ట్ బర్త్‌డే గిఫ్ట్' అంటూ రాసుకొచ్చారు.




# 'హరిహర వీరమల్లు' రెమ్యునరేషన్ తిరిగిచ్చిన పవన్

పవన్‌కల్యాణ్ నటించిన పిరియాడిక్ చిత్రం 'హరిహర వీరమల్లు'. పొలిటికల్ గా బిజీగా ఉండటంతో ఈ మూవీ కంప్లీట్ కావడానికి ఐదేళ్లు పట్టింది.ఈ క్రమంలో పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సినిమా బడ్జెట్ కారణంగా నిర్మాత ఏ.ఎం.రత్నం నష్టపోకుండా.. ఆయనను ఆదుకునేందుకు పవన్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు తీసుకున్న రెమ్యునరేషన్ ను నిర్మాతకు పవన్ తిరిగి ఇచ్చేయనున్నట్లు సమాచారం. కాగా, జూన్ 12న ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈసినిమాలో పవన్ కు జోడీగా నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన టీజర్, సాంగ్స్ కు మంచి స్పందన వచ్చింది. ఇప్పటికే మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో అడ్వాన్స్ బుకింగ్ కూడా ఓపెన్ చేశారు. తెలుగుతోపాటు తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లోనూ ఈ మూవీ విడుదల కానుంది.

# దేవిక అండ్ దానీ' ఫ్యామిలీ వెబ్ సీరిస్

**• పవర్‌పుల్ రోల్‌లో రీతూవర్మ**



టాలీవుడ్‌లో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రీతూ వర్మ. రీసెంట్ గా 'మజాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న ఈ అమ్మడు ప్రజంట్ 'దేవిక అండ్ దానీ' అనే వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఇది ఆమె నటించిన తొలి వెబ్ సిరీస్. దర్శకుడు బి.కిశోర్ రూపొందించగా, సుధాకర్ చాగంటి నిర్మాతగా వ్యవహరించారు. సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు తదితరులు ముఖ్య పాత్రలు పోషించిన ఈ వెజిసిరీస్, ఈ నెల 6న ప్రముఖ ఓటీటీ– వేదిక జియో హాట్ స్టార్ లో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియా సమావేశం అయ్యారు మూవీ టీమ్ ఈ సందర్భంగా రీతూ వర్మ మాట్లాడుతూ.. 'ఇలాంటి కాన్సెప్ట్‌తో సిరీస్ చేయాలని నేనెప్పటి నుంచో అనుకుంటు–న్నా. ఈ క్రమంలోనే 'దేవిక అండ్ డానీ' లాంటి నిజాయితీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇందులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నా. దర్శకుడు కిశోర్ దీన్ని అద్భుతంగా తెరకెక్కించారు. సాధారణంగా ఊర్లో ఉండే అమ్మాయిల్ని.. ఈ పని చేయి, ఆ పని చేయకని ఆంక్షలు పెడుతుంటారు. అలాంటి వాళ్ళు బయటకు వెళ్తే ఎలా మారతారనే విషయాన్ని ఈ సిరీస్‌ల్లో చక్కగా చూపించారు. చాలా మంది అమ్మాయిలను చుట్టు–పక్కల ఉండేవాళ్లు.. నువ్వు ఏం చేయలేవు. సాధించలేవు అని నిరుత్సాహ పరుస్తు న్నారు. అలాంటి అమ్మాయిలకు ఈ 'దేవిక అండ్ డానీ' వెబ్‌సిరీస్ ఓ నమ్మకాన్ని ఇస్తుంది' అని రీతూ తెలిపింది.